RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
గురువారం, అక్టోబర్ 03, 2024
quicktodaynews.com
6



## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**పీర్జాదిగూడ, అక్టోబర్ 2 (క్విక్ టుడే న్యూస్) :**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ఆంజనేయులు, యాసరం శ్రీనివాస్, బాలరాజు, గడీల జగన్ రెడ్డి, చిర్ర సంతోష్, శంకర్రావు, శ్యామల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కు ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతనే కూల్చివేతలు చేపట్టాలి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శేషగిరిరావు

**పీర్జాదిగూడ, అక్టోబర్ 1 (క్విక్ టుడే న్యూస్) :**



మూసి సుందరీకరణ, హైడ్రా లో భాగంగా ఇండ్లు కోల్పోతున్న పేద కుటుంబాలకు ప్రత్యామ్నాయ. మార్గాలను చూపించిన తర్వాతనే వారి ఇండను కూల్చివేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శేషగిరిరావు డిమాండ్ చేశారు. బాధితులకు పరీవాహక ప్రాంతంలో ఇండ్లు కోల్పోతున్న పేదలను గుర్తించి వారికి భరోసా నింపాల్సిన అవసరం ఉందని అన్నారు. బుధవారం ఆయన క్విక్ టుడేతో మాట్లాడుతూ.. ఇప్పుడున్న స్థాయి కన్నా వారికి మెరుగైన సౌకర్యాలతో కల్పించినప్పుడే వారు స్వచ్ఛందంగా వెళ్లడానికి ఇష్టపడతారని తెలిపారు. చెరువులు, కుంటల పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా అభినందనీయమే అయినప్పటికీ పేదలకు మాత్రం అన్యాయం చేయొద్దని అన్నారు. వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం పైనే ఉందని ఆయన తెలిపారు. పేదలు ఎంతో కాలంగా కష్టపడి రూపాయి రూపాయి పోగుచేసుకొని వారి సొంతింటి కలను నెరవేర్చుకుంటే ఇప్పుడు ఉన్నట్టుండి ఒక్క సారిగా వారి ఇళ్లు ఖాళీ చేయాలని, లేదంటే కూల్చివేస్తామని బెదిరించడం సబబు కాదని తెలిపారు. ఇలాగైతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, పేదలకు తీవ్రంగా అన్యాయం జరుగు తుందని అని అన్నారు. ఇప్పటికైనా నిజమైన పేదలను గుర్తించి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపైన ఉందని గుర్తు చేశారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**కూకట్పల్లి: అక్టోబర్: 2 (క్విక్ టుడే న్యూస్)**
మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా "స్వచ్ఛత దివాస్– 2024"కార్యక్రమాన్ని కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో కూకట్ పల్లి, మూసాపేట డిసీలు కృష్ణయ్య, రమేష్ ,ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. "స్వచ్ఛతసేవ "2024 కార్యక్రమము ను గత నెల 17 నుండి ఈనెల రెండవ తారీకు వరకు నిర్వహించిన భారత స్వేచ్ఛ దివాస్" సందర్భంగా బాలాజీ నగర్ వార్డ్ శ్రీనగర్ కాలని ప్రెసిడెంట్ శ్రీనివాసరావు , కే .పి .హెచ్. బి 9 వ ప్రెసిడెంట్ హనుమంతరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి జోనల్. ఏఎంసీ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీ చెప్పినట్లు రోడ్డును శుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే అందరూ శుభ్రంగా ఉంటారని గాంధీని స్ఫూర్తిగా తీసు కోవాలన్నారు. స్వచ్ఛత ది వాసు సందర్భంగా మూసాపేట్, కూకట్పల్లి చెందిన వీరస్వామి, లక్ష్మీ, పవన్, శ్రావణ్, కుమార్, సంపత్, మల్లేష్, స్వచ్ఛ ఆటో కార్మికులను శాలువాతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డిప్యూటీ డి .ఈ సతీష్, శ్రీనివాసరావు, మూసాపేట్ డాక్టర్ కార్తీక్, మనోహర్ రెడ్డి, జమీర్ జవాన్ లు యాదగిరి, ఆటో స్వచ్ఛ కార్మికులు పాల్గొన్నారు. జోనల్ కార్యాలయంలో ఉన్న క్యాంటీన్ నిర్వాహకులను "స్వచ్ఛ క్యాంటీన్"గా గుర్తించి వారి దంపతులను సన్మానించారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**చెన్నూర్, అక్టోబర్ 02. (క్విక్ టుడే న్యూస్)**
ఈరోజు చెన్నూరు మండలంలోని వెంకంపేట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆఫీస్ లో మాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి చెన్నూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజేందర్ ఆధ్వర్యంలో మరియు గ్రామ పెద్ద మనుషుల ద్వారా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. కార్యక్ర మంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ చైతన్య కుమారి, చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాడి రాజేందర్, మరియు నాయకులు రాజి రెడ్డి, శేఖర్ రెడ్డి, దుర్గం రాజబాపు, బొందయ్య, కేశవ రెడ్డి, రామిరెడ్డి, దుర్గం రవి, తిరుపతి, జాడి తిరుపతి, మేడ రాజు,బాపు, శ్రీను, అనిల్,బాడిశగండ్ల లింగయ్య, మరియు గ్రామ కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తులతో జాగ్రత్తగా ఉండండి

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

### మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిలకు ఘన నివాళి



**అనంతపురం, అక్టోబర్ 02 క్విక్ టుడే న్యూస్**
మతోన్మాదం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకుని ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళి అర్పించారు. ఆ తర్వాత టవర్ క్లాక్ సమీపంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అనంత వెంకటామిరెడ్డి మాట్లాడుతూ సత్యం, అహింసను ఆయుధాలుగా స్వాతంత్ర్యం కోసం గాంధీజీ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్.. జై కిసాన్ నినాదంతో దేశాన్ని సంఘటితం చేశారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి పార్టీలు హిందుత్వం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరం. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం దిశగా వైసీపీ పాలనలో అడుగులు పడ్డాయన్నారు. 2019లో వైఎస్ జగన్ నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక వంద రోజుల్లో సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి సంక్షేమ పథకాలను గడపగడపకు చేరువ చేశామని గుర్తు చేశారు. కానీ నేడు చంద్రబాబు నాయకత్వం లోని ప్రభుత్వం వంద రోజుల పాలన అయ్యాక గాంధీజీ జయంతి వేళ మద్యాన్ని అందుబాటులోకి తెస్తోందన్నారు. కర్నూలు జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీ సందర్భంగా నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చి రూ.99కే క్వార్టర్ బాటిల్ అందిస్తామని మహిళలతో చెప్పడం బాధాకరమన్నారు. ఎప్పటికైనా శాంతియుత మార్గమే ఆచర ణీయమని, ప్రతి ఒక్కరూ మతోన్మాద శక్తులను ఎదుర్కొనేం దుకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.



## గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుందాం

**కళ్యాణదుర్గం అక్టోబర్ 2 క్విక్ టుడే న్యూస్**
శాంతి, అహింసా మార్గాలతో పాటు దేశం పరిశుభ్రంగా ఉండాలని బావించే వ్యక్తి మహాత్మా గాంధీ గారి 155 వ జయంతి వేడుకల్లో భాగంగా యూకేలోని ఎన్నారై వెల్ఫేర్ సొసైటీ వారు ప్రపంచ ప్రాఖ్యాతిగాంచిన ఆక్స్ ఫోర్డ్ యూనివర్సిటీ మ్యూజియంలో గ్లోబల్ ఇండియన్స్ వారికి అందించే ప్రతిష్టాత్మకమైన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డును అందుకుంటున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఎమ్మెల్యే అమిలినేని ఆదేశాల మేరకు టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు, టీడీపీ నాయకు లతో కలసి పట్టణంలోని గాంధీ కూడలిలో మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారీ.. అనంతరం స్వచ్ఛత హీ సేవా ముగింపు కార్యక్రమంలో భాగంగా గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కార్మికులకు సన్మానం చేసి, అక్కడి నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు చీపుర్లతో రోడ్లు ఊడుస్తూ టీ కూడలి వరకు ర్యాలీ చేపట్టి టీ సర్కిల్లో స్వచ్ఛతను కాపాడుతామని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పాటుపడతామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

## కొండా సురేఖ క్షమాపణ చెప్పాలి

### నర్సపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**శివ్వంపేట ప్రతినిధి. అక్టోబర్ 2 (క్విక్ టుడే న్యూస్)**



మంత్రి కొండా సురేఖ కేటీఆర్, సమంతపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండి స్తున్నామని నర్సాపూర్ ఎమ్మె ల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. గోమారం గ్రామం సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వ హించారు. మహిళను కించపరిచే విధంగా ఎవరు మాట్లాడిన అది తప్పే అని, కొండా సురేఖ విషయంలో అందరము ఖండించామని, కానీ కొండా సురేఖ తోటి మహిళలపై చేసిన వ్యాఖ్యలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆమెచ్చరించారు.

## గాంధీ జయంతి వేడుకల్లో

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి గోమారంలోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాంతియుత మార్గంలో భారత దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆమె అన్నారు, యువత గాంధీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే సునీతను కలిసిన ఎస్ఐ సత్యనారాయణ

**అనంతపురం రూరల్ అక్టోబర్ 2 క్విక్ టుడే న్యూస్**
చెన్నేకొత్తపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న సత్యనారాయణ బుధవారం అనంత పురంలోని రాప్తాడు శాసనసభ్యురాలు నివాసం లో పరిటాల సునీతమ్మ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి కలవడం జరిగిందన్నారు.

## కుల వివక్షను నిర్మూలించడమే కెవిపిఎస్ లక్ష్యం

**చెన్నూర్, అక్టోబర్ 02. (క్విక్ టుడే న్యూస్)**



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (కేవీపీఎస్) 26వ ఆవిర్భావం దినోత్సవన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ జెండా ఆవిష్కరించిచడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలో దళితులపైన జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రజిలేని పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి బాధితుల పక్షాన నిలబడిందన్నారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని అనేక పోరాటాలు సర్వేలు నిర్వహించామన్నారు. ద ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు దాసరి రాజేశ్వరి, కెవిపిఎస్ నాయకులు, కాలనీవాసులు రాజు, అఖిల్, రవి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం ప్రతినిధి అక్టోబర్ 02 క్విక్ టుడే న్యూస్**



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని కలిశారు. విజయవాడ వరద బాధి తులకు అనంతపురం నియోజకవర్గానికి సంబంధించిన దాతలు అందించిన మొత్తాన్ని చెక్ రూపంలో మంత్రి నారా లోకేష్ కు అంద జేశారు. విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలన్ని పిలుపుతో పలువురు దాతలు పెద్ద ఎత్తున సాయం అందించారు. ఇందులో ఏఎన్ఆర్ మండి ఎండి గురు, సిఆర్పి మండి ఎండి అమర్, సెవెన్ హిల్స్ మండి ఎండి శీనలు ఐదు లక్షల రూపాయలు, రాజహంస బిల్డర్స్ అధినేతలు శ్రీనివాసులు, శేఖర్, సాగర్ లు అందజేసిన మూడు లక్షల రూపాయల చెక్కుతో పాటు వైయస్సార్ కన్స్ట్రక్షన్స్ ఎండి శివారెడ్డి అందజేసిన 1లక్ష, అనంతపురం ఆయిల్ మిల్లర్స్ అండ్ సప్లయర్స్ వారు అందించిన 1లక్ష రూపాయలు చెక్కును, అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియే షన్, పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ ఫెలోషిప్ కమిటీ మెంబర్స్, టిడిపి నాయకుడు శివరాం హోటల్ యజమాని రాఘవేంద్ర చౌదరి మరియు శ్రీ వాసవి వారు అందజేసిన మొత్తం రూ.11,28,100 చెక్కును నారా లోకేష్ కు అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవను మంత్రి లోకేష్ అభినందించారు. మరోవైపు అర్బన్ నియోజకవర్గంలోని పలు సమస్యల్ని లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపాల్టీ ఉన్న సమస్యల్ని, అలాగే నిధుల మంజూరు అంశాల గురించి చర్చించారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ల గురించి చర్చించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అన్ని అంశాలకు మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వీటిపై తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తెలిపారు

## జాతిపిత ఆశయాలను సాధించాలి

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ, అక్టోబర్ – 02 (క్విక్ టుడే న్యూస్) జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను సాధించేందుకు యువత కృషి చేయాలని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవటమే నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు. గాంధీ జయంతి సందర్భంగా మాహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం భాస్కర్ రావు మాట్లాడారు. ఆంగ్లేయుల బానిస, నిరంకుశ పాలన నుంచి అఖండ భారతావనిని విముక్తి కల్పించిన గొప్ప స్వతంత్ర్య సమరయోధుడు గాంధీ అని అన్నారు. సత్యం, అహింస, ధర్మం,శాంతియుత మార్గాల్లో నడిచిన బాపూజీ తన కలలను సాకారం చేసుకున్నారని అన్నారు. అంటరానితనం, కుల, మత వివక్షల్లేని సమాజస్థాపన కోసం కృషి చేశారని అన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలనే ఆయన నమ్ముకున్నారని చెప్పారు. సత్యాగ్రహం, సహాయనిరాకరణ అనే ఆయుధాలతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి చెందుతుందనే సిద్ధాంతాన్ని గాంధీ నమ్మేవారని అన్నారు. ఎదుర్కొన్న ఒడిదుడుకుల గురించి తెలుసుకోవాలంటే గాంధీ ఆత్మకథ సత్యాన్వేషణలో నా ప్రయోగాలు అనే పుస్తకాన్ని యువత కచ్చితంగా చదవాలని భాస్కర్ రావు కోరారు.

